'బోడో ఒప్పందం'తో రాజ్యాంగబద్ధ స్వయం ప్రతిపత్తి

బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ శాంతి ఒప్పందం

- కోక్రాఝర్ జిల్లాలోని దోత్మాలో 2024, మార్చి 16న జరిగిన ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ 57వ వార్షిక సమావేశంలో బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ శాంతి ఒప్పందం 2020 లోని నిబంధనల్లో దాదాపు 82 శాతం పూర్తి కాగా, మిగిలిన నిబంధనలను రెండేళ్లలోపు పూర్తి అవుతాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

ప్రత్యేక బోడో రాష్ట్ర ఉద్యమం కాలక్రమం:

- బోడో రాష్ట్రం కోసం తొలి ఉద్యమం(1967-68): అసోం ప్లెయిన్ ట్రైబ్స్ కౌన్సిల్, బోరో ఉదయచల్ అని పిలువబడే ఇతర మైదాన ప్రాంత తెగ ప్రజల కోసం ప్రత్యేక యూనియన్ ప్రాంతాన్ని డిమాండ్ చేసింది. కానీ అది విఫలమైంది.
- నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోల్యాండ్) స్థాపన (1986): 1986, అక్టోబర్ 9న, రంజన్ దైమరీ నేతృత్వంలో బోడో సెక్యూరిటీ ఫోర్స్ ఆవిర్భవించింది. 1994, నవంబర్ 25న నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్‌గా మారింది.
- బ్రహ్మపుత్ర నదికి ఉత్తరాన ఉన్న ప్రాంతాల్లో సార్వభౌమ బోడో లాండ్‌ను స్థాపించాలనే ఉద్దేశ్యంతో ఇది స్థాపించబడింది.

బోడో ఉద్యమం (1987): బోడో లాండ్ పేరిట ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండ్ చేస్తూ ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ 1987లో బోడో ఉద్యమాన్ని ప్రారంభించింది.

బోడో ఒప్పందం (1993): ఎబీఎస్‌యూ, బోడో పీపుల్స్ యాక్షన్ కమిటీలతో పరిష్కార మెమోరాండం (బోడో ఒప్పందం)పై సంతకం చేసింది. ఈ ఒప్పందాన్ని బోడోలాండ్ అటానమస్ కౌన్సిల్ యాక్ట్ 1993గా పిలుస్తారు.

- దీని లక్ష్యం బోడో ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, జాతి, సాంస్కృతిక పురోగతి కోసం రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తిని ఇవ్వటం.

తొలి త్రైపాక్షిక బోడో ఒప్పందం (2003): 2003లో న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం, అసోం ప్రభుత్వం, బోడో లిబరేషన్ టైగర్ ప్రతినిధుల మధ్య పరిష్కార ఒప్పందం కుదిరింది.

- అసోం రాష్ట్రంలో బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ స్వయంప్రతిపత్తి సంస్థను ఏర్పాటు చేయడం, ఆ స్వయంప్రతిపత్తి సంస్థకు ఆరో షెడ్యూల్ కింద రాజ్యాంగ రక్షణ కల్పించడం ఈ ఒప్పందం లక్ష్యం.
- బోడోలాండ్ అటానమస్ కౌన్సిల్ చట్టం 1993ని సవరించి, బోడోలాండ్ అటానమస్ కౌన్సిల్ (సవరణ) చట్టం 2003ను తీసుకొచ్చారు.

రెండో త్రైపాక్షిక బోడో ఒప్పందం (2020): 2020లో భారత ప్రభుత్వం, అసోం రాష్ట్ర ప్రభుత్వం, బోడో ప్రతినిధులు లేదా సమూహాల (ఎబీఎస్‌యూ, ఎన్‌డీఎఫ్‌బీ, యూబీపీవో) మధ్య ఒక చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రస్తుతం ఉన్న బీటీఏడీ (బోడోలాండ్ టెరిటోరియల్ ఏరియాస్ డిస్ట్రిక్ట్) పేరును బీటీఆర్ (బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్) గా మార్చింది.

- నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోల్యాండ్ (ఎన్‌డీఎఫ్‌బీ) పరిధిలోని నాలుగు వర్గాలతో పాటు 1972 నుంచి ప్రత్యేక బోడో రాష్ట్రం కోసం ఉద్యమిస్తున్న ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్, యునైటెడ్ బోడో పీపుల్స్ ఆర్గనైజేషన్‌లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో 2020లో బోడో ఒప్పందం కుదిరింది.

ఒప్పందంలోని ముఖ్యాంశాలు:

- బోడోల్యాండ్ టెరిటోరియల్ ఏరియా డిస్ట్రిక్ గా ఉన్న ప్రాంతాన్ని బోడోల్యాండ్ ప్రాదేశిక ప్రాంతం (బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్)గా వ్యవహరించాలి.
- ఆ ప్రాంత పరిధిలో ఉన్న మూడువేల పైచిలుకు గ్రామాల్ని బోడోల జనసంఖ్య రీత్యా పునఃసమీక్షించి మార్పులు చేర్పులు చేయడం జరిగింది.
- ఆ ప్రాంతంలో జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, వైద్య కళాశాల, క్యాన్సర్ హాస్పిటల్స్ ఏర్పాటు.
- కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న బోడోలకు హిల్స్ ట్రైబ్ హోదా, దేవనాగిరి లిపిలో బోడో భాష రాష్ట్ర అధికారిక అనుబంధ భాషగా గుర్తింపు పొందింది.

బోడోలాండ్ టెరిటోరియల్ ప్రాంతం- బోడో ప్రజలు:

- బోడోలాండ్ లేదా బీటీఆర్‌ను గతంలో బీటీఏడీ అని పిలిచేవారు.
- అసోం రాష్ట్రంలో ఒక స్వతంత్ర భూభాగం, ఇది బ్రహ్మపుత్ర నది ఉత్తర ఒడ్డున, అరుణాచల్ ప్రదేశ్, భూటాన్ పర్వతాల క్రింద ఉంది.
- ఈ భూభాగాన్ని 2003లో రెండో త్రైపాక్షిక ఒప్పందంలో కొన్ని షరతులతో ఏర్పాటైన బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ నిర్వహిస్తుంది.
- రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద పేర్కొన్న బీటీఏడీ, ఇతర ప్రాంతాలు పొరసత్వం (సవరణ) చట్టం, 2019 నుంచి మినహాయించబడ్డాయి.
- బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్‌లోని కోక్రాఝర్, బక్సా, ఉదల్‌గిరి, చిరాంగ జిల్లాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు.
- అసోం జనాభాలో దాదాపు 5-6% ఉన్నారు.
- బోడో ప్రజలు బోడో భాషను మాట్లాడతారు. ఇది భారత రాజ్యాంగంలో 22వ షెడ్యూల్డ్ భాషల్లో ఒకటిగా గుర్తించబడింది.
- బోడో ప్రజలను భారత రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్లో మైదాన తెగగా గుర్తించారు.
- వీళ్ళు ఎక్కువగా బాథోయిజం మతాన్ని ఆచరిస్తారు. ఈ మతం ఇటీవల అధికారక మతంగా గుర్తింపు పొందింది.
- జానపద నృత్యం: బగురుంబా లేదా బార్డిసిఖ్లా

రోప్ వే పర్యాటకంపై దృష్టి పెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడమే లక్ష్యంగా రోప్ వే పర్యాటకంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.

రాష్ట్రంలో గోల్కొండ, వరంగల్ కోటల తర్వాత ప్రాధాన్యం ఉన్న భువనగిరి కోటను స్వదేశీదర్శన్ 2.0 పథకం కింద రూ.56.81 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయడంతో పాటు, రోప్ వే మార్గాన్ని ఏర్పాటు చేయనుంది.

భువనగిరి కోట పక్కనే ఉన్న హైదరాబాద్-వరంగల్ 165వ జాతీయ రహదారి నుంచి కోట వద్దకు కిలోమీటరు దూరం మేర రోప్ వే ఏర్పాటుకానుంది. రాష్ట్రంలో తొలి రోప్ వేగా ఇది గుర్తింపు పొందనుంది. ఈ కోట పశ్చిమ చాళుక్య వంశానికి చెందిన పాలకుడైన త్రిభువన మల్ల ఆరో విక్రమాదిత్యచే ఏకశిలారాతి గుట్టపై నిర్మించబడింది. అతని పేరు మీదుగా దీనికి త్రిభువనగిరి అని పేరు వచ్చింది. ఈ పేరు క్రమంగా భువనగిరి అయ్యింది.

మరో నాలుగు రోప్ వేస్ ఏర్పాటుకు ప్రణాళికలు:

భువనగిరి కోటతో పాటు రాష్ట్రంలో మరో నాలుగు ప్రాంతాల్లో రోప్‌వేస్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. పర్వతమాల ప్రాజెక్టు కింద ఇవి మంజూరు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు పంపించింది.

యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి 2 కి.మీ.
నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండపైకి 2 కి.మీ.
నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా 5 కి.మీ.
మంథనిలోని రామగిరి కోట వరకు 2 కి.మీ.

కరెంట్ అఫైర్స్

రైజినా డైలాగ్ 2025 (మార్చి 17-19)

- మార్చి,17 నుంచి 19వరకు న్యూఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్ 10వ ఎడిషన్ కి 125 దేశాలకు చెందిన సుమారు 3,500 మంది ప్రతినిధులు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.
- వీరిలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్, అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ తులసీ గబార్డ్ 20 దేశాల విదేశాంగ మంత్రులతో పాటు పలువురు ప్రభుత్వాధినేతలు, సైనిక కమాండర్లు, పారిశ్రామిక వేత్తలు, సాంకేతిక నిపుణులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులున్నారు. తొలిసారిగా తైవాన్ సీనియర్ భద్రతాధికారి కూడా ఇందులో పాల్గొన్నారు.
- 2025 థీమ్: కాలచక్ర(వీల్ ఆఫ్ టైమ్): ప్రజలు, శాంతి, గ్రహం /భూగోళం
- రైజినా డైలాగ్‌ను భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది.
- భౌగోళిక రాజకీయాలు, ఆర్థికాంశాలు, డిఫెన్స్, వాతావరణ మార్పులు, సైబర్ భద్రత, వాణిజ్యం వంటి అంతర్జాతీయ అంశాలపై లోతైన చర్చలు జరపడానికి 2016 నుంచి భారత ప్రభుత్వం రైజినా డైలాగ్స్‌ను ప్రతి ఏటా నిర్వహిస్తుంది.
- వర్తమాన అంశాల్లో ప్రపంచ దేశాల మధ్య సహకారానికి ఈ సదస్సు అవకాశాలను అన్వేషిస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఢిల్లీలో అత్యంత ముఖ్యమైన ప్రభుత్వ భవనాలు, భారత ప్రభుత్వ అధికార స్థానానికి మారుపేరుగా నిలిచిన రైసినా హిల్ నుంచి ఈ సదస్సుకు రైసినా డైలాగ్ అని నామకరణం చేశారు.

టేస్ట్ అట్లాస్‌లో బెస్ట్ ఇండియన్ బ్రెడ్స్



- ప్రముఖ ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ 'టేస్ట్ అట్లాస్' ప్రపంచంలోని 50 ఉత్తమ బ్రెడ్ల జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో మొదటి రెండు స్థానాల్లో భారత్‌కు చెందిన వంటకాలు గార్లిక్ బటర్ నాన్ (మొదటిస్థానం), అమృత్‌సరి కుల్చా (రెండో స్థానం)నిలిచాయి.
- టాప్ 10 వంటకాలు: గార్లిక్ బటర్ నాన్, అమృత్‌సరి కుల్చా (ఇండియా), కార్నాంబ పిడేసి(టర్కీ), రోటీ కనై(మలేషియా) పాన్ డే బోనో(కొలంబియా), పరోటా (ఇండియా), పావో అలెంటెజానో (పోర్చుగల్), నాన్ (ఇండియా), పియాడినా రొమాగ్నోలా (ఇటలీ), పావో డి క్వెయిజో (బ్రెజిల్)

ఈ జాబితాలో చోటుదక్కించుకున్న భారతీయ వంటకాలు

- గార్లిక్ బటర్ నాన్ (మొదటిస్థానం), అమృత్సరి కుల్చా (రెండో స్థానం), తమిళనాడు పరోటా (6వ స్థానం), నాన్ (8వ స్థానం) ఉత్తరాది పరోటా (18వ స్థానం), భటూరే వంటకం (26వ స్థానం), పాత భారతీయ రోటీ (35వ స్థానం).
- ఇటీవల టేస్ట్ అట్లాస్ విడుదల చేసిన ప్రపంచంలోని ఉత్తమ వంటకాల జాబితాలో భారతీయ వంటకాలు 12వ స్థానం దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో నిలిచిన మొదటి 5 దేశాలు: గ్రీక్, ఇటాలియన్, మెక్సికన్, స్పానిష్, పోర్చుగీస్.
- ప్రముఖ ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ 'టేస్ట్ అట్లాస్' ప్రపంచవ్యాప్తంగా స్వీట్స్, బ్రేక్ ఫాస్ట్, నాన్ వెజ్, వెజ్, విభిన్న వంటకాలు, ఫేమస్ రెస్టారెంట్లు, బేవరేజెస్, ఆధారంగా వివిధ కేటగిరీల్లో ఉత్తమమైన వాటికి దేశాల వారిగా ప్రతిఏటా ర్యాంకులు ఇస్తుంది.
- ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ లక్ష్యం: సాంప్రదాయ వంటకాలను, పదార్థాలను సంరక్షించడం, ప్రామాణికమైన రెస్టారెంట్లను ప్రోత్సాహించడం, కలినరీ టూరిజం (ఆహార పర్యాటకం)ను ప్రోత్సహించడం.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



విద్య, ఉద్యోగ సమాచారం

నాన్ టీచింగ్ పోస్టులు..

పాలక్కడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** జూనియర్ హిందీ అసిస్టెంట్, జూనియర్ అటెండెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 12
- **వెబ్‌సైట్:** https://joinus.iitpkd.ac.in

ఎస్ఎం పోర్ట్‌లో...

శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, మేనేజర్, ట్రెయినీ డాక్ పైలట్
- **విభాగాలు:** కార్పొరేట్ లీగల్, ఐటీ, ఎన్విరాన్‌మెంట్ సేఫ్టీ
- దరఖాస్తు, చివరితేదీ తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://smp.smportkolkata.in

ఎన్‌పీఎల్‌లో..

బెంగళూరులోని సీఎస్ఐఆర్-నేషనల్ ఏరోస్పేస్ ల్యాబొరేటరీస్ (ఎన్‌పీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** ఏప్రిల్ 7
- **వెబ్‌సైట్:** https://www.nal.res.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఎం.బీ.ఏ స్పెషల్, నీట్ బాటనీ 2025 కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఉత్తరాఖండ్ రాష్ట్ర రెండో అధికారిక భాష ఏది?

1. **1929లో ఢిల్లీ కేంద్ర శాసనసభలో పొగ బాంబులను విసిరినవారు ఎవరు?**
   1) సుఖ్‌దేవ్, శివరామ్ రాజ్‌గురు
   2) భగత్ సింగ్, బతుకేశ్వర్ దత్
   3) ఖుదీరామ్ బోస్, అప్పకుల్లా ఖాన్
   4) ఉద్ధమ్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్
2. **వివిధ దేశాల కరెన్సీలను 'బాస్కెట్ ఆఫ్ గూడ్స్' విధానం ద్వారా పోల్చిన ఆర్థిక సిద్ధాంతం ఏది?**
   1) థియరీ ఆఫ్ ట్రాజెడీ ఆఫ్ ది కామన్స్
   2) పబ్లిక్ చాయిస్ థియరీ
   3) గేమ్ థియరీ
   4) పర్చేసింగ్ పవర్ పారిటీ
3. **ఔరంగాబాద్ నుంచి 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి ప్రదేశం పేరు తెలపండి?**
   1) ఔరంగాపూర్ 2) ముర్షద్‌పూర్
   3) ఖుల్తాబాద్ 4) సుల్తాన్‌పూర్
4. **భారత రాజ్యాంగంలో సవరణ సంఖ్య 61 ప్రాముఖ్యత ఏమిటి?**
   1) ఆరుగురు సభ్యుల ప్యానెల్ ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టులకు న్యాయమూర్తులను నియమించే పద్ధతిని సవరించారు
   2) 6, 14 సంవత్సరాల మధ్య పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య ప్రాథమిక హక్కుగా మారింది, ఇది ప్రభుత్వ బాధ్యత
   3) ఒకే దేశం, ఒకే పన్ను అనే ఆలోచనను తీసుకురావడానికి వస్తు, సేవల పన్నును ప్రవేశపెట్టారు
   4) ఎన్నికల్లో ఓటింగ్ వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు
5. **దేశంలో అధికంగా చెలామణి అవుతున్న వ్యవసాయ గ్రామీణ పత్రికగా లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్‌కు ప్రవేశించిన వ్యవసాయ పత్రిక పేరు తెలపండి?**
   1) కృషి జాగరణ్
   2) అగ్రికల్చర్ వరల్డ్
   3) ఫార్మ్ అండ్ ఫుడ్
   4) అగ్రికల్చర్ టుడే
6. **అత్యధిక వన్డే ఇంటర్నేషనల్ పరుగుల రికార్డును కలిగి ఉన్న వెస్టిండీస్ క్రికెటర్ ఎవరు?**
   1) గ్యారీ సోబర్స్ 2) క్రిస్ గేల్
   3) బ్రియాన్ లారా 4) వివియన్ రిచర్డ్స్

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

7. **1952లో జరిగిన బెంగాళీ భాషా ఉద్యమ జ్ఞాపకార్థం యునెస్కో 1999లో 'అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం'గా ఏ తేదీని ప్రకటించింది?**
   1) సెప్టెంబర్ 5 2) సెప్టెంబర్ 19
   3) ఫిబ్రవరి 21 4) జనవరి 26
8. **క్యూబ్ శాట్ 'SREESAT-1' వ్యవస్థ అంటే ఏమిటి, దాన్ని దేనికి ఉపయోగిస్తారు?**
   1) వైమానిక చిత్రాలను తీయడానికి, ప్రతి చదరపు 10 కిలోమీటర్ పచ్చదనాన్ని కొలవడానికి ఇది ఒక ప్రయోగం
   2) ఇది క్యాంపస్‌లో నిఘా పెట్టడానికి, అనుమానాస్పద కదలికలను రికార్డు చేయడానికి కెమెరాతో అమర్చిన డ్రోన్
   3) ఇది వాతావరణ పారమితులను కొలవడానికి సెన్సార్లతో బెలూన్ ఆధారిత పర్యావరణ పర్యవేక్షణ వ్యవస్థ
   4) క్యాంపస్‌లోని సిబ్బంది, విద్యార్థులందరికి ఉచిత వైఫై సేవను అందించడానికి ఒక వైమానిక వ్యవస్థ
9. **భారత్‌లో ఉన్న ప్రపంచంలో అతిపెద్ద పిప్రేరింగ్ యార్డ్ పేరు ఏమిటి?**
   1) అలంగ్ (గుజరాత్)
   2) ట్యూటికోరిన్ (తమిళనాడు)
   3) విశాఖపట్నం (ఏపీ)
   4) కొచ్చి (కేరళ)
10. **కింది వాటిలో ఏది జైద్ పంటకు ఒక ఉదాహరణ?**
    1) ఆవాలు 2) చెరుకు
    3) పుచ్చకాయ 4) బార్లీ
11. **మకర సంక్రాంతి పవిత్ర దినోత్సవం సందర్భంగా అర్ధ కుంభమేళా మొదటి రోజు స్నానాన్ని ఏమంటారు?**
    1) అఖండ్ స్నాన్ 2) అభంగ్ స్నాన్
    3) షాహి స్నాన్ 4) విశేష్ స్నాన్
12. **రైతులకు స్వల్పకాలిక అధికారిక రుణాన్ని అందించే లక్ష్యంతో 1998లో ప్రారంభించిన పథకం?**
    1) కిసాన్ క్రెడిట్ కార్డ్
    2) ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన
    3) పీఎం మంత్రి ఫసల్ బీమా యోజన
    4) పరంపరాగత్ కృషి వికాస్ యోజన
13. **శాస్త్రీయ దక్షిణ భారత చిత్రలేఖనాల అత్యంత ప్రాచుర్యం పొందిన రూపాల్లో ఒకటైన సెమీ విలువైన రాళ్లు, ముత్యాలు, గాజు ముక్కల అలంకారాలు కలిగి ఉండేది ఏమిటి?**
    1) తంజోర్ పెయింటింగ్
    2) మధుబని పెయింటింగ్
    3) వర్లి పెయింటింగ్
    4) మైసూర్ పెయింటింగ్
14. **ప్రతిభావంతురాలు, తెలివైనది, ధైర్యవంతురాలు, అద్భుతమైన పాలకురాలు, గొప్ప యోధురాలు కూడా అయిన దక్షిణాసియా మొదటి మహిళా ముస్లిం పాలకురాలు ఎవరు?**
    1) రుఖయ్యా సుల్తాన్ బేగం
    2) రజియా సుల్తానా
    3) సలీమా సుల్తాన్ బేగం
    4) మరియం ఉజ్ ఝుమాని
15. **బౌద్ధమతంలోని త్రిరత్నాల్లో భాగం కానిది ఏది?**
    1) ధర్మ 2) బుద్ధ
    3) సంగ 4) కర్మ
16. **కళ, నృత్య రంగాల్లో ప్రతిష్ఠాత్మక పురస్కారాల్లో దేన్ని ప్రభుదేవాకు ప్రదానం చేశారు?**
    1) భారతరత్న 2) పద్మ భూషణ్
    3) పద్మ విభూషణ్ 4) పద్మశ్రీ
17. **ధరలు, వినియోగదారుల ఆదాయం వంటి ఇతర ఆర్థిక చరరాశుల్లో ఒక వస్తువు కోసం డిమాండ్ ఎంత ప్రభావవంతంగా మారుతుందో సూచించేది.. ఇది డిమాండ్ చేసిన పరిమాణంలోని మార్పు శాతంతో మరొక ఆర్థిక చరరాశిలో మార్పు శాతంతో భాగించడం ద్వారా గణించేది?**
    1) డిమాండ్ అస్థిరత
    2) అపరిపక్వ డిమాండ్
    3) డిమాండ్ స్థితిస్థాపకత
    4) పరిపక్వ డిమాండ్
18. **వాతావరణంలోని ప్రాథమిక గ్రీన్‌హౌస్ వాయువుల జాబితాలో ఏది భాగం కాదు?**
    1) కార్బన్ డై ఆక్సైడ్ 2) మీథేన్
    3) నీటి ఆవిరి 4) ఆక్సిజన్
19. **2017, అక్టోబర్‌లో పదవీ విరమణ చేసిన దేశ అతిపెద్ద దీర్ఘ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నూతన చైర్‌పర్సన్‌గా నాయకత్వం వహించిన తొలి మహిళ ఎవరు?**
    1) చందా కొచ్చర్
    2) అరుంధతి భట్టాచార్య
    3) శిఖా శర్మ
    4) నైనా లాల్ కిద్వాయ్
20. **తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య నీటి భాగస్వామ్యం గురించి చర్చల్లో ఏ బోర్డు పాల్గొంది?**
    1) నర్మదా నీటి వివాదాల ట్రిబ్యునల్
    2) తుంగభద్ర బోర్డు
    3) గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్
    4) కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు
21. **ఉత్తరాఖండ్ రాష్ట్ర రెండో అధికారిక భాష ఏమిటి?**
    1) గర్వాలి 2) సంస్కృతం
    3) ఆంగ్లం 4) కుమావోని
22. **2019, జూలైలో ఏ ఆపరేషన్‌లో 541 మంది పిల్లలను రక్షించి వారి కుటుంబాలకు అప్పగించారు?**
    1) ఆపరేషన్ ముస్కాన్
    2) ఆపరేషన్ ప్రీడం
    3) ఆపరేషన్ సహ్యోగ్
    4) ఆపరేషన్ మదద్
23. **భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి, స్వీకరించిన తేదీ ఏది?**
    1) 1947, ఆగస్టు 15
    2) 1950, జనవరి 26
    3) 1949, నవంబర్ 26
    4) 1952, ఏప్రిల్ 1
24. **2011 జనాభా లెక్కల ప్రకారం విస్తీర్ణం ప్రకారం దేశంలో అతిపెద్ద జిల్లా ఏది?**
    1) బార్మర్ (రాజస్థాన్)
    2) కర్నూలు (ఏపీ)
    3) జైసల్మేర్ (రాజస్థాన్)
    4) కచ్ (గుజరాత్)
25. **కావేరి నదీ జలాల ప్రాంతంలో మూడింట ఒక వంతు చెట్లతో విస్తరిస్తూ ఆగ్రో ఫారెస్ట్రీలో రైతులు 242 కోట్ల చెట్లను నాటడానికి తోడ్పడేలా ఇషా ఫౌండేషన్‌కు చెందిన సద్గురు ప్రారంభించిన ప్రాజెక్టు పేరు?**
    1) కావేరి కాలింగ్ 2) గ్రీన్ కావేరి
    3) క్లీన్ కావేరి 4) కావేరి ఇంటర్ లింక్
26. **బ్రిటిష్ వారిని భయపెట్టి గ్వాలియర్‌ను స్వాధీనం చేసుకోవడానికి ఝాన్సీకి చెందిన రాణి లక్ష్మీబాయితో కలిసి పనిచేసిన 1857 నాటి గెరిల్లా హీరో పేరు?**
    1) బాలాజీ విశ్వనాథ్
    2) తాంతియా తోపే
    3) మహాద్జి షిండే
    4) తానాజీ మలుసారే
27. **ఈఫిల్ టవర్ కంటే 2.5 రెట్లు ఎక్కువ ఏయూ ఉక్కు ఉండే, ఏ బహుళజాతి సంస్థ తన అతిపెద్ద క్యాంపస్‌ను 2019, ఆగస్టులో హైదరాబాద్‌లో ప్రారంభించింది?**
    1) వాల్‌మార్ట్ 2) అమెజాన్
    3) గూగుల్ 4) ఐకియా
28. **అంతర్జాతీయ అవార్డు సరికాని జత, అవార్డు ఇచ్చిన ఫీల్డ్ ఏది?**
    1) ప్రిస్ట్లే మెడల్- కెమిస్ట్రీ
    2) అబెల్ బహుమతి- గణితం
    3) అగాఖాన్ అవార్డు- ఆర్కిటెక్చర్
    4) మానీ అవార్డు- సైకాలజీ
29. **అహ్మదాబాద్‌కు చెందిన మల్లికా సారాభాయ్ అనే నర్తకి ఏ శాస్త్రీయ నృత్య రూపకాలతో సంబంధం కలిగి ఉంది?**
    1) ఒడిస్సీ, మణిపురి
    2) కూచిపూడి, భరతనాట్యం సర్వద
    3) కథక్, మోహినీ అట్టం
    4) కథాకళి, ఒడిస్సీ
30. **గాంధీజీ తన క్విట్ ఇండియా ప్రసంగంలో 'డూ ఆర్ డై'కి ఏ ప్రదేశంలో పిలుపునిచ్చారు?**
    1) ఇద్గా మైదాన్ (సిమ్లా)
    2) సబర్మతి ఆశ్రమం (అహ్మదాబాద్)
    3) గోవాలియా ట్యాంక్ మైదాన్ (ముంబై)
    4) అగాఖాన్ ప్యాలెస్ (పుణె)
31. **ప్రయాణికుల నుంచి అభిప్రాయాన్ని సేకరించడానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతి నెల నిర్వహించే కార్యక్రమం పేరు?**
    1) యువర్ వాయిస్ కౌంట్స్
    2) కేర్ ఆన్ వీల్స్
    3) డయల్ యువర్ ఆర్టీసీ
    4) ఎంజాయ్ యువర్ జర్నీ
32. **హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ హోదాను పొందింది, ఇప్పుడు కేవలం నాలుగు ఇతర సంస్థలను కలిగి ఉన్న ఉన్నత సమూహంలో ఉంది. నాలుగు ఇతర సంస్థల్లో ఒకటి ఏది?**
    1) ఐఐఎం అహ్మదాబాద్
    2) ఐఐటీ బాంబే
    3) బనారస్ హిందూ విశ్వవిద్యాలయం
    4) మద్రాస్ విశ్వవిద్యాలయం
33. **విస్తీర్ణం పరంగా రాజస్థాన్ తర్వాత దేశంలో రెండో అతిపెద్ద రాష్ట్రం?**
    1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
    3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
34. **1928లో అధినివేశ ప్రతిపత్తి ఇవ్వడం ఆధారంగా స్వతంత్ర భారత్ కోసం భవిష్యత్తు రాజ్యాంగమైన, కాంగ్రెస్ పార్టీ నెహ్రూ నివేదికను ఎవరు రాశారు?**
    1) మోతీలాల్ నెహ్రూ
    2) జవహర్‌లాల్ నెహ్రూ
    3) కమలా నెహ్రూ
    4) గంగాధర్ నెహ్రూ
35. **అశోక చక్రవర్తిని బౌద్ధమతం వైపు మళ్లించి తర్వాత బౌద్ధమత గొప్ప అనుచరుడిగా మార్చిన యుద్ధం ఏది?**
    1) కళింగ యుద్ధం
    2) పానిపట్ యుద్ధం
    3) సెల్యూసిడ్ మౌర్యన్ యుద్ధం
    4) కురుక్షేత్ర యుద్ధం
36. **హిందుస్థానీ సంగీత పురాతన ఘరానా ఏది?**
    1) పాటియాలా ఘరానా
    2) ఆగ్రా ఘరానా
    3) కిరాణా ఘరానా
    4) గ్వాలియర్ ఘరానా
37. **2019లో రష్యాలో ఎత్తయిన శిఖరమైన మౌంట్ ఎల్ బ్రుస్సును అధిరోహించి భారత్ నుంచి మొదటి ట్రిపుల్ యాంప్యుటీగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నివాసి పేరు?**
    1) భరత్ తమ్మినేని 2) శేఖర్ గౌడ్
    3) అరుణ్ కుమార్ తివారీ
    4) సోమలరాజు నితిన్
38. **ఆదేశిక సూత్రాలు అనే అంశం ఏ దేశం నుంచి తీసుకున్నారు?**
    1) ఫ్రాన్స్ 2) జపాన్
    3) చైనా 4) ఐర్లాండ్
39. **వినూత్న ఆలోచనలతో, బయోటెక్నాలజీ ఫ్రాంటియర్ పరిశోధనలను కొనసాగించాలని కోరుకునే అత్యుత్తమ యువ శాస్త్రవేత్తలను గుర్తించడానికి, నైపుణ్యాన్ని పెంచడానికి 2005లో ప్రారంభించిన కెరీర్ ఓరియెంటెడ్ అవార్డు పేరు?**
    1) సన్ ఫార్మా సైన్స్ స్కాలర్ అవార్డు
    2) నేషనల్ బయోసైన్స్ అవార్డ్ ఫర్ కెరీర్ డెవలప్‌మ